తెలంగాణ మీడియా

మన యాసే.. మన బలం

తెలుగుదినపత్రిక సంపుటి :2 సంచిక: 87 మంగళవారం 11 మార్చి 2025 పేజీలు :8 వెల రూ.5

Published from : Karimnagar Circulated to : Adilabad, Warangal, Hyderabad, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy

25 ఏళ్ల కిందట ఓటమికి

భారత్ ప్రతీకారం



వివరాలు 7లో..

బడ్జెట్‌లో ప్రాజెక్టులకు పరిమిత నిధులు

- అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం
- మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతన్నం
- 39సార్లు కాకుంటే 99 సార్లు ఢల్లీవెళతాం
- అవసరమైతే ఢల్లీలో ధర్నాకైనా వెనకాడం
- మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
- మీడయా చిట్‌చట్‌లో సిఎం రేవంత్ వెల్లడి

ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

హైదరాబాద్,మార్చి10 : 'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో మిగతా 2వ పేజీలో..

పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సున్నా రావటానికి కారణం నేనే

యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో

గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

వివరాలు 3లో..

పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్ ,మార్చి10:

మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది.

వివరాలు 4లో..

ఓటింగ్ అక్రమాలపై పట్టు..

వివరాలు 4లో..

పార్లమెంట్ బడ్జెట్ సెషన్స్ లో ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి విపక్షాలు. ఓటింగ్ అక్రమాలు, హిందీ, డీలిమిటేషన్, మణిపూర్ అల్లర్లపై విపక్షాలు ప్రభుత్వాన్ని ఊపిరాడకుండా చేశాయి. ఒకవైపు కాంగ్రెస్, మరోవైపు డీఎంకే, తృణమూల్ తదితర పార్టీలు వివిధ అంశాలపై గొంతెత్తడంతో సమావేశాలు వాయిదాల పర్వం అందుకున్నాయి. సోమవారం (మార్చి 10) సమావేశాలు ప్రారంభం కాగానే డీఎంకే సభ్యులు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీపై పట్టుబట్టారు. హిందీని బలవంతంగా రుద్దడంపై ఉభయసభలను స్తంభింపజేశారు.

తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయ్

- అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం
- అబద్ధాలతో పాలనను సాగించలేం
- ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం : కేటీఆర్

వివరాలు 2లో..

హైదరాబాద్ ,మార్చి10:

అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు.

అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్

వివరాలు 3లో..

ప్రణయ్ హత్య కేసులో సంచలన తీర్పు

- సుభాష్ శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష

నల్గొండ,మార్చి10:

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడిరచింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది.

వివరాలు 2లో..



వివరాలు 3లో..

నేను ఎవరి సింపతీ మీద రాజకీయాల్లోకి రాలేదు

- రాజకీయంగా ఫైట్ చేస్తా
- త్వరలో సినిమాల్లో కూడా నటిస్తున్నా : జగ్గారెడ్డి



వివరాలు 7లో..

ఫోన్ ట్యాపింగ్ కేసులో తీర్పు వాయిదా

హైదరాబాద్,మార్చి10:

ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్ పై వాదనలు ముగిశాయి. తీర్పును కోర్టు వాయిదా వేసింది. గతంలో చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ పై పంజా గుట్టలో నమోదైన రెండో ఎఫ్ ఐఆర్ పై ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు వేసిన పిటిషన్ పైన సుదీర్ఘ వాదనల తర్వాత ఈరోజు వాదనలు

మిగతా 2వ పేజీలో..

- నేడు నామినేషన్ల పరిశీలన.. 13న ఉపసంహరణ
- పోటీ లేక ఏకగ్రీవం అయ్యే అవకాశం

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ల గడువు సోమవారంతో పూర్తయ్యింది. తెలంగాణలో 5 స్థానాలకు, ఏపీలో 5 స్థానాలకు గానూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు మార్చి 2న నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్యాబలమ ఆధారంగా కాంగ్రెస్ కు 4 స్థానాలు దక్కగా.. బీఆర్ఎస్ కు ఒక స్థానం దక్కింది. అయితే పాత్తులో భాగంగా తమ 4 స్థానాల్లో ఒకదానిని సీపీఐకి కేటాయిస్తున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ తరపున విజయశాంతి, అద్దంకి దయాకర్, కేతావత్ శంకర్ నాయక్ బరిలో ఉండగా.. వీరి మిత్రపక్షం సీపీఐ తరపున నెల్లికంటి సత్యం పేరును ఖరారు చేసింది.

మిలియన్ మార్చ్‌కు నేటితో 14 ఏళ్లు

- నాటి పరిస్థితులను గుర్తు చేసుకున్న కేటీఆర్, హరీశ్‌రావు

వివరాలు 3లో..

అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఘటన 3లో